# రతన సుత్త

1. యానీధ భూతాని సమాగతాని, భుమ్మాని వాయాని వ అన్తలిక్ఖే సబ్బే వ భూతా సుమనా భవన్తు, అథో పి సక్కచ్చ సుణన్తు భాసితం

2. తస్మా హీ భూతా నిసామేథ సబ్బే, మేత్తం కరోథ మానుసియా పజాయ దివా చ రత్తో చ హరన్తి యే వలిం, తస్మా హి నే రక్ఖథ అప్పమత్తా

3. యం కిఞ్చి విత్తం ఇధ వా హురం వా, సగ్గేసు వా యం రతనం పణీతం ననో సమం అత్థ తథాగతేన, ఇదమ్పి బుద్ధే రతనం పణీతం ఏతేన సచ్చేన సువత్థి హోతు

4. ఖయం విరాగం అమతం పణీతం, యదజ్ఝగా సక్యమునీ సమాహితో న తేన ధమ్మేన సమత్థి కిఞ్చి, ఇదమ్పి ధమ్మే రతనం పణీతం ఏతేన సచ్చేన సువత్థి హోతు.

5. యం బుద్ధసేట్ఠో పరివణ్ణాయీ సుచిం, సమాధి మానన్తరిక
ఞ్ఞమాహు సమాధినా తేన సమోన విజ్జతి, ఇదమ్పి ధమ్మే రతనం
పణీతం ఏతేన సచ్చేన సువత్థి హోతు.

6. యె పుగ్గలా అట్ఠ సతం పసత్థా, చత్తారి ఏతానియుగాని హోన్తి
తే దక్ఖిణెయ్యా సుగతస్స సావకా, ఏ తేసు దిన్నాని మహప్ఫలాని
ఇదమ్పి సంఘే రతనం పణీతం, ఏతేన సచ్చేన సువత్థి హోతు

7. యే సుప్పయుత్తా మనసా దళ్హేన, నిక్కామినో గోతమ
సాసనమ్హి తే పత్తిపత్తా అమతం విగయ్హ, లద్ధా ముధా నిబ్బుతిం
భుఞ్జమానా ఇదమ్పి సంఘే రతనం పణీతం, ఏతేన సచ్చేన
సువత్థి హోతు

8. యధిన్నఖీలో పఠవిం సితో సియా, చతుబ్భి వాతేహి
అసప్పకమ్పియో తథూపమం సుప్పరిసం వదామి, యో
అరియసచ్చాని అవేచ్చ పస్సతి ఇదమ్పి సంఘే రతనం పణీతం,
ఏతేన సచ్చేన సువత్థి హోతు

9. యే అరియసచ్చాని విభావయన్తి, గంభీర వఞ్ఞన సు దేసితాని
కిఞ్చాపితే హోన్తి భుసప్పమత్తా, న తే భవం అట్ఠమం ఆదియన్తి
ఇదమ్పి సంఘే రతనం పణీతం, ఏతేన సచ్చే న సువత్థి హోతు

10. సహావస్స దస్సనసమ్పదాయ, తయస్సు ధమ్మా జహితా భవన్తి
సక్కాయ దిట్ఠి విచికిచ్ఛితం చ, సీలబ్బతం వా పి యదత్థి
కించి చతూహపాయేహి చ విప్పముత్తో, ఛచాభి ఠానాని
అభబ్బోకాతుం ఇదమ్పి సంఘేరతనం పణీతం, ఏతేన సచ్చేన
సువత్థి హోతు

11. కిఞ్చాపి సోకమ్మం కరోతి పాపకం కాయేన వాచా ఉదచేతసా వా అభబ్బో సో తస్స పటిచ్చాదాయ అభబ్బతా దిట్ఠపదస్స వుత్తా ఇదమ్పి సంఘే రతనం పణీతం, ఏతేన సచ్చేన సువత్థి హోతు.

12. వనప్పగుంబే యధా పుస్సితగ్గే, గిమ్హానమాసే పఠమస్మిం గిమ్హే తథూపమం ధమ్మవరం అదేసయి, నిబ్బాణ గామిం పరమంహితాయ ఇదమ్పి బుద్ధే రతనం పణీతం, ఏతేన సచ్చేన సువత్థి హోతు.

13. వరో వరఞ్ఞు వరదో వరాహరో, అనుత్తరో ధమ్మవరం అదేసయి ఇదమ్పి బుద్ధే రతనం పణీతం, ఏతేన సచ్చేన సువత్థి హోతు

14. ఖణం పురాణం నవంనత్థి సమ్భవం, విరత్తచిత్తా ఆయతికే భవస్మిం
తే ఖీణబీజా అనిరూహిళిఛనా, నిబ్బన్తి ధీరా యథాయమ్పదీపో
ఇదమ్పి సంఘే రతనం పణీతం, ఏతేన సచ్చేన సువత్థి హోతు

15. యానీధ భూతాని సమాగతాని, భుమ్మాని వాయాని వ అన్తళిక్ఖే
తథాగతం దేవమనుస్స పూజితం, బుద్ధం నమస్సామ సువత్థి
హోతు

16. యానీధ భూతాని సమాగతాని, భుమ్మాని వాయానివ అన్తళిక్ఖే
తథాగతం దేవమనుస్స పూజితం, ధమ్మం నమస్సామ సవత్థి
హోతు

17. యానీధ భూతాని సమాగతాని, భుమ్మాని వాయానివ అన్తళిక్ఖే
తథాగతం దేవమనుస్స పూజితం, సంఘం నమస్సామ సవత్థి
హోతు

(రతన సుత్త సమాప్తం)

—

# రతన సూత్రం

1. ఈ విధంగా భూమిమీద, ఆకాశంలోను, కూర్చొని ఉన్న ప్రాణులన్ని ప్రసన్న మగుగాక, మన ఈ కథను ఆదర పూర్వకంగా వినునుగాక.

2. కనుకనే సర్వప్రాణులారా వినండి. పగలు రాత్రి మిమ్ములను రక్షిస్తున్నందుకు మనుష్య మాతృల యెడల మైత్రి చేయండి. ఇందుకే అప్రమత్తులై వారిని రక్షించండి.

3. ఇహలోకంలో గాని, పరలోకంలో గాని ఉన్నధనం స్వర్గలోకంలో ఉన్న రత్నాలు గాని ఏవీ బుద్ధునికి సమానం (శ్రేష్ఠం) కాదు. బుద్ధునిలో ఉత్తమ రత్నమున్నది.-ఈ సత్య వచనాలతో శుభం కలుగుగాక.

4. శాక్యముని ఏకాగ్రతలో ఏ ఉత్తమ అమృతాన్ని, వైరాగ్యాన్ని సర్వ దోషనాశిని అయిన నిర్వాణాన్ని పొందాడో ఆ ధర్మానికి సమానమైనది, వేరే శ్రేష్ఠమైనది ఏదీలేదు. ఇది కూడా ధర్మంలో ఉత్తమ రత్నమై యున్నది. - ఈ సత్యవచనాలతో శుభం కలుగుగాక.

5. అత్యంత శ్రేష్ఠమైన బుద్ధభగవానుడు ఏ పవిత్ర సమాధి (మార్గాన్ని) శీఘ్ర ఫలదాయినిగా చెప్పాడో, ఆ సమాధికి (మార్గానికి) సమానమైనది వేరే శ్రేష్ఠ మైనది ఏదీలేదు. ఇది కూడా ధర్మంలో ఉత్తమరత్నమై యున్నది. - ఈ సత్య వచనాలతో శుభం కలుగుగాక.

6. బుద్ధుల ద్వారా ప్రశంసించబడిన ఎనిమిది విధాల వ్యక్తులు నాలుగు జతలుగా ఉంటారు. వారు బుద్ధుని శిష్యులు.దక్షిణ ఇవ్వడానికి యోగ్యులు. వీరికి దాన మిచ్చుటలో మహాఫలం కలుగుతుంది. ఇది కూడా సంఘంలో ఉత్తమ రత్నమై యున్నది. ఈ సత్యవచనాలతో శుభం కలుగుగాక.

7. ఎవరయితే గౌతమబుద్ధుని శాసనంలో తృష్ణారహితులై దృఢ మనస్సుతో లగ్నమౌతారో, వారు పొందవలసిన దానిని పొంది అమరత్వానికి చెందిన శ్రేష్ఠత్వాన్ని పూర్తి స్వేచ్ఛతో ఆస్వాదిస్తారు. ఇది కూడా సంఘంలో ఉత్తమ రత్నమై యున్నది. ఈ సత్యవచనాలతో శుభం కలుగుగాక.

8. ఏ విధంగా అయితే భూమిలో స్థాపించబడిన స్తంభం నాలుగు వైపుల నుండి వీచే గాలులకు కంపించదో, అదే విధంగా ఆర్యసత్యాలను సరియైన విధంగా జ్ఞానంతో తెలుసుకొన్న సత్పురుషుడు కూడా అని నేను చెపు తున్నాను. ఇది కూడా సంఘంలో ఉత్తమ రత్నమై యున్నది. ఈ సత్యవచనాలతో శుభం కలుగుగాక.

9. బుద్ధుని ద్వారా ఉపదేశింపబడిన నాలుగు ఆర్యసత్యాలను అర్థం చేసుకొన్న గంభీర ప్రజ్ఞావంతులు అనుకోకుండ ఎటువంటి ప్రమాదంలో పడినప్పటికి, వారు ఎనిమిదవ జన్మం పొందరు. ఇది కూడా సంఘంలో ఉత్తమ రత్నమైయున్నది. ఈ సత్యవచనాలతో శుభం కలుగుగాక.

10. దర్శన ప్రాప్తి కలిగిన వెంటనే మూడు బంధనాలయిన సత్కాయ దృష్టి, విచికిత్స, శీలవ్రత పరామార్శనే కాకుండా యితర బంధనాలు కూడా తెగిపోతాయి. అతను నాలుగు అపాయాల నుండి ముక్తుడౌతాడు. ఆరు ఘోర పాపకార్యాలను ఎప్పుడూ చేయడు. ఇది కూడా సంఘంలో ఉత్తమ రత్నమై యున్నది. ఈ సత్యవచనాలతో శుభం కలుగుగాక.

11. ఒకవేళ మనోవాక్కాయలతో ఏదేని పాపకార్యం చేసినట్లయితే దానిని అతను ఎప్పుడూ కూడదాచి ఉంచలేదు. ఎందుకంటే నిర్వాణదర్శి దాచి ఉంచడంలో అసమర్థుడుగా చెప్పబడ్డాడు. ఇది కూడా సంఘంలో ఉత్తమ రత్నమై యున్నది. ఈ సత్యవచనాలతో శుభం కలుగుగాక.

12. ఏ విధంగానైతే వసంత ఋతువు ప్రారంభంలో వనం, వృక్షాలు పుష్పించి మేల్కొంటాయో అదేవిధంగా బుద్ధ భగవానునిచే ఇవ్వబడిన శ్రేష్ఠ ధర్మోపదేశం నిర్వాణం వైపు తీసుకువెళ్ళి ఎంతో మంచిని కలుగజేస్తుంది. ఇది కూడా బుద్ధునిలో ఉత్తమ రత్నమై యున్నది. ఈ సత్యవచనాలతో శుభం కలుగుగాక.

13. శ్రేష్ఠ నిర్వాణదాత, శ్రేష్ఠ ధర్మజ్ఞాత, శ్రేష్ఠమార్గ నిర్దేశకుడు. శ్రేష్ఠ లోకోత్తరుడు అయిన బుద్ధుడు ఉత్తమ ధర్మాన్ని ఉపదేశించాడు. ఇది కూడా బుద్ధునిలో ఉత్తమ రత్నమై యున్నది. సత్యవచనాలతో శుభం కలుగుగాక.

14. పూర్వకర్మలన్నీ క్షీణించిపోయినవారు, క్రొత్తవి ఉత్పన్నం కానివారు, పునర్జన్మ నుండి మనస్సు విరక్తి చెందిన వారు, క్షీణించిన విత్తనాలవంటి వారు. తృష్ణ ముగిసిన వారు, దీపం వలె నిర్వాణ ప్రాప్తులవుతారు. ఇది కూడా సంఘంలో ఉత్తమ రత్నమై యున్నది. ఈ సత్యవచనాలతో శుభం కలుగుగాక.

15. దైవాలచేత, మనుష్యులచేత పూజింపబడుతున్న తథాగతునికి ఈ సమయంలో భూమిమీద, ఆకాశంలోను ఉన్న అన్ని ప్రాణులు, మనం బుద్ధునికి నమస్కరిస్తున్నాం. శుభం కలుగుగాక.

16. దైవాల చేత, మనుష్యులచేత పూజింపబడుతున్న తథాగతునికి ఈ సమయంలో భూమి మీద, ఆకాశంలోను ఉన్న అన్ని ప్రాణులు, మనం ధర్మానికి నమస్కరిస్తున్నాం. శుభం కలుగుగాక.

17. దైవాలచేత, మనుష్యులచేత పూజింపబడుతున్న తథాగతునికి ఈ సమయంలో భూమి మీద, ఆకాశంలోను ఉన్న అన్ని ప్రాణులు, మనం సంఘానికి నమస్కరిస్తున్నాం శుభం కలుగుగాక.

(రతన సూత్రం సమాప్తం)